# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 7 సెప్టెంబర్ 2025


## లేబర్ యూనియన్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ 19వ వార్డుకు చెందిన లేబర్ యూనియన్ రాష్ట్ర నాయకులు సదుర్ల రమేష్ ఇటీవల ప్రమాదవ శాత్తు బైక్ నుండి పడి కాలుకు గాయం అయింది. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఆయన ఇంటికి వెళ్లి సదుర్ల రమేష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆయన కోలుకోవాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి కృష్ణ యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ల సెల్ ఫోన్లను నిషేధించాలి

### -చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, చింతల కుమార్‌యాదవ్



**మల్హర్ సెప్టెంబర్ 06(నినాదం):** ఆర్టీసీ రథచక్రాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం కావాలంటే ప్రయాణికులే కీలకం కాబట్టి,ప్రయాణికుల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు, ఆర్టీసీ సంస్థ డ్రైవర్లకు సెల్ఫోన్ వాడకాన్ని నిషేదించాలని యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ శనివారం ప్రభుత్వానికి,ఆర్టీసీ సంస్థకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో మాట్లాడారు విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్ తన వద్ద సెల్ఫోన్ కలిగి ఉండకుండా చూడడం ద్వారా ప్రయాణం సురక్షితంగా సాగుతుతొందని పేర్కొన్నారు.బస్సు నడుపుతున్న సమయంలో డ్రైవర్లు సెల్ఫోన్లో మాట్లాడటం వల్ల జరిగే ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు ఆర్టీసీ సంస్థ ఈ నిర్ణయం తీసుకోవాలని కోరారు.రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా నిబంధన అమలు చేయాలన్నారు..

## తొలి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలేకు భారతరత్న బిరుదు ఇవ్వాలి

### -జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయ గిరి సమ్మయ్య



**మల్హర్ సెప్టెంబర్ 06 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల ఎడ్లపల్లి మాట్లా డుతూ గురుపూ జోత్సవము సందర్భంగా భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే భారతదే శంలోనే అందరికీ మహిళల కు విద్యను అందించిన ఘనత సావిత్రిబాయి పూలేకు మాత్రమే మహారాష్ట్ర రాష్ట్రంలో పూణేలో విశ్రాంబాగ్ వాడలో కులమత భేదం లేకుండా అందరి మహిళలకు విద్యను అందించే, స్వంతంగా పాఠశాలలు ఏర్పాటు చేసి, బాలికలకు విద్యాబ్యాసాలు అందించారు నేటి కేంద్ర ప్రభుత్వంవెంటనే సావిత్రి బాయ్ పూలే కు భారతరత్న బిరుదు ప్రకటించాలి అని ప్రభుత్వాన్ని బీసీ సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

## అంగరంగ వైభవంగా అనంత కోటి పద్మనాభ స్వామి వ్రతాలు



**మహాముత్తారం, సెప్టెంబర్ 06 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలో రంగనాథ స్వామి దేవాలయంలో శనివారం అనంత చతుర్థి ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో పూజించారు. ఆలయ పూజారులు భక్తులకు అనంత కోటి పద్మనాభ స్వామి వ్రతంను క్లుప్తంగా వివరించారు. సుమారుగా 30 కుటుంబాలు అనంత కోటి వత్తులు వెలిగించి భక్తిని చాటుకున్నారు. పూజల అనంతరం ఆలయ ప్రధాన పూజారులు భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. దేవాలయ ప్రాంగణంలో వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. చతుర్థి రోజు దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## మంత్రిని విమర్శిస్తే ఊరుకునేది లేదు



**మహాముత్తారం సెప్టెంబర్ 06 (నినాదం):** మంథని నియోజకవర్గంలో అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మండల యువజన కాంగ్రెస్ విభాగం ఉపాధ్యక్షుడు ఆలోత్ రూబీన్ నాయక్ ప్రకటనలో హెచ్చరించారు. బిజెపి నాయకులకు విద్యావ్యవస్థపై మాట్లాడే హక్కు లేదని విమర్శించారు. ఒకవైపు గ్రామాల అభివృద్ధి మరోవైపు విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. మహాముత్తారం మండలంలో అనేక నిధులు కేటాయించి అభివృద్ధికి పాటుపడుతుంటే ఓర్వలేకనే బిజెపి నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు కేటాయించి విద్యావ్యవస్థను మెరుగుపరుస్తుంటే బిజెపి నాయకులకు మింగుడు పడడం లేదన్నారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు నోరు దగ్గర పెట్టుకోవాలని ఆయన హెచ్చరించారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు



**భూపాలపల్లి (నినాదం):** జిల్లా మల్హార్ మండలం మల్లారం యూరియా కోసం రైతులు ఉదయం నుంచే షాపుల ఎదుట పడిగాపులు కాస్తున్నారు. మండలంలోని తాడిచెర్ల, మల్లారం,కొయ్యూర్ గ్రామాల్లోని ఎరువుల దుకాణాల ఎదుట రోజు కనిపిస్తున్న దృశ్యం ఇది. యూరియా కొరత కారణంగా ఎక్కడ దొరుకుతుందా అని పరుగులు తీస్తూ రైతులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.వర్షాలు బాగా కురవడంతో వరి నాట్లు వేసుకున్న రైతులు యూరియాను వేసుకోడానికి అదను కావడంతో ప్రతి రోజూ తెల్లవారుజామునే ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు పడే పరిస్థితి వచ్చింది.తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకారం కేంద్రం తోపాటు ఎరువుల షాపుల్లో యూరియాను విక్రయిస్తున్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రానికి యూరియా వచ్చిన వెంటనే రైతులు బారులుదిరుతున్నారు.స్టాక్ అయిపోయే వరకు ఒక్కో రైతుకు రెండు బస్తాలను అందిస్తున్నారు.యూరియా కేవలం గంట లోపే అయి పోవడంతో చాలా మంది రైతులు యూరియా దొరక్క నిరాశతో వెనుదిరిగి పోతున్నారు.

## నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు మోటారబుల్ కండిషన్ ఉండాలి

### -ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ రోడ్లపై సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 6 (నినాదం):** నియోజకవర్గంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన రోడ్లని వెంటనే రిపేరు చేయాలని, గుంతల మయంగా మారి ప్రమాదకరంగా మారిన రోడ్లను గుర్తించి త్వరితగతిన వాటిని పూడ్చివేయాలని, వర్షాల వల్ల ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అన్నారు మునుగోడు శాసనసభ్యులు సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని. క్యాంపు కార్యాలయంలో, యాదాద్రి నల్గొండ జిల్లాల ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా, రోడ్ల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి నియోజకవర్గంలో ఇప్పటికే 700 కోట్ల రూపాయలతో 221 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అన్నారు. మరో 343 కోట్ల వ్యయంతో 120 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులు మంజూరు దశలో ఉన్నాయని, తెలిపారు. మరొక 170 కోట్ల వ్యయంతో 4 రోడ్లను హెచ్ ఏ ఎం రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోసల్స్ పంపించామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఇప్పటికే 254 కోట్ల వ్యయంతో 75 రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, తెలిపారు. మరొక 262 కోట్ల వ్యయంతో 58 రోడ్లు అభివృద్ధి చేయాలని, ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖ కలుపుకొని 1500 కోట్ల రూపాయలతో వివిధ దశల్లో రోడ్ల అభివృద్ధి కి పనులు జరుగుతున్నాయన్నారు.. రాబోయే కాలంలో మరో 1500 కోట్ల రూపాయలు రోడ్లకు నిధులు తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వీటితో మునుగోడు నియోజకవర్గంలోని రోడ్డు నెట్వర్క్ రూపురేఖలన్నీ మారిపోతాయని, ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి నల్గొండ జిల్లాల అధికారులు, ఏడు మండలాలకు చెందిన ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం)** వనపర్తి జిల్లా రేవల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బాయి మల్లేష్ తల్లి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన మ్యాదరమోని నరసింహ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులైన ఎండీ.యూసుఫ్, అంకూరి బాచి భార్య బాలకిష్టమ్మ, నాగపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దొడ్డి కురుమయ్య కుటుంబాలను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి.మైనుద్దీన్ మృతి చెందాడు.ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆర్థిక సాయం అందించారు. గడ్డకరి సునీత వెంకటేష్ బైక్ పై నుంచి కింద పడి గాయమైంది. సోషల్ మీడియా జానయ్య బైక్ పై నుంచి పడి గాయమైంది. వారిని కూడా నిరంజన్ రెడ్డి పరామర్శించారు.మాజీ మంత్రి వెంట మాజీ జడ్పీటీసీ బీమయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, మాజీ కోప్షన్ సభ్యులు ఖాజా తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేతలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలో బిజెపి నాయకులు బొజ్జ శరత్ తండ్రి చక్రపాణి శనివారం మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జమ్మికుంట పట్టణ మాజీ సర్పంచ్ బిజెపి నేత ఎర్రం రాజు సురేందర్ రాజు. శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సురేందర్ రాజు మాట్లాడుతూ చక్రపాణి మృతి కుటుంబానికి తీరని లోటు అని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముకుంద సుధాకర్ కొండపర్తి ప్రవీణ్ గట్టు రాకేష్ గౌడ్ సట్ల సునీల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన యాత్రలో కానిస్టేబుల్ పై దాడి



**కోదాడ, సెప్టెంబరు 6(నినాదం):** కోదాడ పట్టణంలో నిమర్జన యాత్రలో కానిస్టేబుల్ పై దాడి చేశారు... పట్టణంలోని అనంతగిరి రోడ్డు లో యాత్ర కొనసాగుతున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు మధ్యమత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటుండగా వారిని నిలువరించేందుకు కానిస్టేబుల్ నరేష్ ప్రయత్నించాడు. ఈ క్రమంలో నరేష్ పై రాడ్డుతో దాడి చేయడంతో తల పగిలింది. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కొరకు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు... సంఘటన స్థలానికి కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి చేరుకొని పరిశీలించి , పూర్తిస్థాయిలో వివరాలను సేకరించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు...

## ప్రజా ప్రభుత్వంలో రోడ్డెక్కుతున్న అన్నదాత

### భూ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రఘు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 6 (నినాదం):** ప్రజా ప్రభుత్వం పేరుతో పాలన సాగిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎరువులు అందించలేని దుస్థితిలో ఉండడం సిగ్గుచేటని భూ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రఘు అన్నారు. శనివారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ లాగానే పోలీసు నిర్బంధాలు ప్రజలపై రైతులపై పెరుగుతున్నాయని, ఇది ఇలాగే కొనసాగితే ప్రజల నుండి తిరస్కరణ తప్పదని అన్నారు. మాట్లాడితే ప్రజా ప్రభుత్వం,రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో ఎందుకు విఫలమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దలకు రాజకీయాలపై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై, ప్రజల అవసరాలపై లేదని ఇప్పటికైనా రైతుల, ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు తగినంత యూరియా అందించకుంటే రానున్న రోజుల్లో తహసిల్దార్, కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం తీసుకోవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బోయినపల్లి రాజేశ్వరరావు, నాయకులు కుక్కముడి రాజేష్ లు పాల్గొన్నారు.

## మెరిడియన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



సిద్దిపేట, నినాదం ప్రతినిధి : డా క్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకుని, మెరిడియన్ లో సెప్టెంబర్ 6న గురువుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తమ గురువులకు పుష్పగుచ్చాలు సమర్పించి, వారిపై తమ గౌరవాన్ని తెలియజేశారు.పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డి, ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి, సౌజన్యలు మాట్లాడుతూ, “గురువులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజ దిశ, దశను మార్చే శక్తి కేవలం గురువులకు మాత్రమే ఉందని” పేర్కొన్నారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాన్ని రంజింపజేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఆటలు ఆడించి అందులో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం ఈనెల 8 నుండి 13 వరకు హనుమకొండ జిల్లా కోర్టులో నిర్వహించబడుతున్న జాతీయ వినియోగించుకోవాలని ముల్కనూర్ ఎస్సై రాజు అన్నారు. ఈ లోకాదాలతో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మోటార్ వెహికల్ యాక్సిడెంట్, వివాహ, కుటుంబ, ఇన్సూరెన్స్ ఇతర ఆర్థిక సంబంధ కేసులు పరిష్కరించడం జరుగుతుందని కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని అన్నారు.

## ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అంతటి గొప్పగా ఎదగాలి

### -రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

### -విద్యార్థులకు భట్టి విద్య కాకుండా లాజిక్ నేర్పించండి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం)** ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అంతటి గొప్పగా ఎదగాలని, విద్యార్థులకు ఉపాధ్యాయులు మనసుపెట్టి విద్యా బోధన చేయాలని తద్వారా వనపర్తి జిల్లాను విద్యాపరంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలను శనివారం వనపర్తి ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి హాజరై మాట్లాడారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఒక అధ్యయనమన్నారు.నిరుపేద కుటుంబంలో పుట్టి...మొదటగా ఆయన ఉపాధ్యాయుడిగా ప్రస్థానం మొదలై.. అంచలంచెలుగా ఎదిగి దేశానికి ప్రథమ పౌరుడిగా ఉన్నారన్నారు.తన పుట్టినరోజును టీచర్స్ డే గా జరుపుకోవాలని సూచించడం ఉపాధ్యాయులకు గొప్ప గౌరవం అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం అంటే ఉపాధ్యాయులకు ఇచ్చిన గౌరవమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యను అభ్యసించే సమయంలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఆయనకు క్షేత్రస్థాయిలో కూడా ఎన్నో ఇబ్బందులు పడి ఉన్నతంగా ఎదిగారన్నారు.విద్యావ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని,అందులో భాగంగానే పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయులకు పదోన్నతులు, కొత్త టీచర్ల నియామకం అన్నారు.ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ( అంతర్జాతీయ ప్రమాణాలతో) ఏర్పాటు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నూతన విద్యా విధానం తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో వనపర్తి జిల్లా ఉత్తీర్ణత శాతం పెంచాలని, అందుకు ప్రతి ఉపాధ్యాయుడు మనసు పెట్టి బోధించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఉన్న ఏ ఒక్క ఉద్యోగి అయిన ఎంత చేసిన అప్పటి వరకే సంతృప్తి ఉంటుందని,కానీ ఉపాధ్యాయుడి వృత్తి చాలా పవిత్రమైనదన్నారు.నిజాయితీగా విలువలతో కూడుకున్న ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు.జనాభా సర్వే అయిన..ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిర్వహించిన అందులో ఉపాధ్యాయులు పనిచేస్తేనే అందరికీ ఒక నమ్మకం ఉంటుందన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో రెండు జిల్లాలను విద్యా పరంగా ఉత్తమ జిల్లాలుగా గుర్తించారని అందులో వనపర్తి జిల్లా లేకపోవడం బాధ కలిగించిందన్నారు. విద్యాపర్తిగా ఉన్న వనపర్తి రానున్న రోజుల్లో చదువులో ఉత్తమ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను సూచించారు. విద్యార్థుల్లో భట్టి విధానం కాకుండా లాజిక్ అర్థం చేసుకునే విధంగా బోధించాలని సూచించారు. సృజనాత్మకత, నైతిక విలువలను నేర్పిస్తూ సమాజానికి మేలు చేసే వారిగా తీర్చిదిద్దాలన్నారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో తపస్సును రగిలించి.. వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.విద్యార్థులకు బోధనతో పాటు శాస్త్రవేత్తల గురించి మంచి కథలు చెప్పి వారి మనసును ఆకర్షించాలని అప్పుడే విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెడతారన్నారు. ఉపాధ్యాయులు, పోలీసు శాఖ, జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేస్తే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఎదుగుతుందన్నారు.పోలీస్ శాఖ నుంచి విద్యార్థులకు టైక్వాండో, మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అంతకు ముందు కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయానికి ప్రత్యేకతగా నిలిచిన బోనాల పండుగ సంబంధించిన వేషధారణలతో ప్రత్యేక నృత్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలకు ఎంపికైన 63 మంది ఉపాధ్యాయులకు మెమెంటో, ప్రశంస పత్రంతో పాటు శాలువాతో సన్మానం చేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డిఈఓ మహమ్మద్ గని, గణేష్, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 7 సెప్టెంబర్ 2025


## ఎన్ఎస్పీఈఈగా గోపీనాథ్



**మిర్యాలగూడ సెప్టెంబర్6( నినాదం):** నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఓ అండ్ ఎం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా మ్మూడ్ గోపీనాథ్ భాధ్యతలు స్వీకరించారు.ఎన్ఎస్పీలో డిఈగా పని చేస్తూ పదోన్నతిపై ఈఈగా మిర్యాలగూడలోనే నియామకం అయ్యారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈఈ గోపీనాథ్ కు బోకే,శాలువాతో సత్కరించి అభినందలు తెలిపారు కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,బంజారా సంఘం నాయకులు కేతావత్ సీతారాం నాయక్,మాత్రు నాయక్, నాని నాయక్, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, క్యాంప్ ఉద్యోగుల సంఘం నాయకులు కోలా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారులు పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**-కలెక్టర్ ఈలా త్రిపాఠి**




**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 6( నినాదం):** గ్రామపాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు .శనివారం ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ కు హాజరై మాట్లాడుతూ గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతున్నదని, ఎలాంటి సిఫారసులకు ,పక్షపాతానికి ఇందులో తావు లేదని అన్నారు. గ్రామ పలనాధికారులుగా ఉత్తర్వులు అందుకున్న వారు సోమవారం నాటికి నూటికి నూరు శాతం విధుల్లో చేరాలని కోరారు. అభ్యర్థులందరి సమక్షంలోనే ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఐచ్చికాల మేరకు పోస్టింగులు కేటాయించడం జరుగుతున్నదని, అందువల్ల గ్రామ పాలన అధికారులు వారి ఐచ్ఛికం మేరకు తీసుకున్న పోస్టులలో చేరి శ్రద్ధ వహించి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వానికి రెవిన్యూ శాఖపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత గ్రామ పాలన అధికారులపై ఉందని అన్నారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో త్రాగునీటి పైపులైన్లు ధ్వంసం...!

**-తాగునీటి కోసం ఇబ్బందుపడుతున్న విద్యార్థులు**

**-ఆకతాయిల చేష్టలతో విసుగు చెందుతున్న గ్రామస్తులు**



**కోదాడ, సెప్టెంబర్ 6 (నినాదం):** సరస్వతి నిలయాలుగా భావించాల్సిన ప్రభుత్వ పాఠశాలలో కొంతమంది ఆకతాయిలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన పాఠశాలలు నేడు రక్షణ లేకుండా పోయాయి.అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు రెచ్చిపోయారు. విద్యార్థుల తాగునీటి కోసం ఏర్పాటుచేసిన పైపులైన్లు రాళ్లతో ధ్వంసం చేశారు. పైపులను ధ్వంసం కావడంతో విద్యార్థులకు త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. గత మూడు నెలల క్రితం కూడా పాఠశాల ఆవరణలో మద్యం తాగి సీసాలను పడవేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. పాఠశాలలో ఈ విధంగా ప్రవర్తిస్తున్న ఆకతాయిలపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

**-సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి**



**కోదాడ, సెప్టెంబర్ 6(నినాదం):** రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని అధికారు లను కోరారు. అనంతగిరి మం డలం శాంతినగర్ గ్రామంలో శని వారం ఆయన మాట్లాడుతూ... జిల్లాలో యూరియా కోసం రైతులు పడుతున్న బాధలు వర్ణాతీతం అన్నారు. కోదాడ నియోజకవర్గంతోపాటు జిల్లాలో సమయానికి యూరియా అందక పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.
విత్తనాలు వేసి ఓవైపు వర్షాల కోసం రైతులే ఎదురు చూస్తున్నారని ఇప్పుడు యూరియా కోసం ఎదురుచూడాల్సి వస్తుందని అన్నారు.. భారీ వర్షాలతో పలుచోట్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వాపోయారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని కోరారు.

## ఒక లక్ష 30 వేల రూపాయలకు గణేష్ లడ్డు దక్కించుకున్న ప్రశాంత్



**చింతపల్లి, సెప్టెంబర్ 6 ( నినాదం)** మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన శ్రీ గణేష్ విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో చెట్టుమల్ల ప్రశాంత్ కుమార్ ఒక లక్ష 30 వేల రూపాయలకు లడ్డు ను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గోవింద్ యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ సలీం పాషా, ఆ మాజీ ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, భోగరాజు మధుసూదన్, కోటేష్ కొప్పుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.









## కాసాని వీరేశ్ ఆధ్వర్యంలో గణపతికి ఘనంగా పూజలు

**హైదరాబాద్ నినాదం:** బాచుపల్లి లో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహ మండపంలో కాసాని వీరేష్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సు సంపన్నం కావాలని, అట్టడుగు వర్గాలు అభివృద్ధి పదంలో నడవాలని ఆయన ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించి గణపతిని వేడుకున్నారు.















## బల్కంపల్లి గణపతికి ఘనంగా శోభాయాత్ర

ప్రత్యేక ఏర్పాట్లలో పాల్గొన్న బల్కంపల్లి రాజా బాబా మిత్రబృందం. బల్కంపల్లిలో నెలకొలిపిన గణపతి విగ్రహ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. బల్కంపల్లి రాజా బావ మిత్రబృందం ఈ ప్రత్యేక ఏర్పాట్లలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు. మండపం నుండి ట్యాంక్బండ్ వరకు మేళ తాళాల మధ్య ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో బల్కంపేట ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా గణపతికి వీడుకోలు పలికారు.



## కోదాడలో లడ్డు పాట రికార్డు మోత



**కోదాడ, సెప్టెంబర్ 6(నినాదం):** కోదాడలో లడ్డు పాట రికార్డు మోత మోగింది... పట్టణంలో కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రులు ముగించుకుని చివరి రోజు నిమజ్జనం సందర్భంగా శనివారం లడ్డూ వేలంపాటను నిర్వహించారు. మూడు గంటలపాటు నిర్వహించిన ఈ వేలంపాట ఉత్కంఠ భరితంగా కొనసాగింది. చివరికి శ్రీ లక్ష్మీ సాయి లారీ సప్లై ఆఫీస్ వారు చింతల వీరయ్య బృందం సభ్యులు 3,51,557.00 రూపాయలకు పాటలో స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చింతల వీరయ్య కు అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానం చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీను,వెంపటి పద్మ, మధుసూదన్, గట్ల కోటేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షులు అర్వపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షులు చాప గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు, కోశాధికారి సముద్రాల బద్రిష్, బొడ్ల నాగేశ్వరరావు, ఆగిర్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ జడ్పిటీసి, ఎంపీటీసీ, పోలింగ్ బూత్ల జాబితా




**మిర్యాలగూడ సెప్టెంబర్ 6 (నినాదం):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీలు, జడ్పీటీసీ ఎన్నికలు 2025 నిర్వహించుటకు ముసాయిదా ఫోటో ఓటర్ల, పోలింగ్ కేంద్రాల జాబితాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజల కోసం నోటీసు బోర్డుపై ఏర్పాటు చేశామని ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ తెలిపారు. డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాలు పరిషత్ కార్యాలయంలో పెట్టామన్నారు. మొత్తం 19 ఎంపీటీసీలు, 1 జడ్పీటీసి, మిర్యాలగూడ మండలం ఓటర్లు 55180, మొత్తం పోలింగ్ కేంద్రాలు 99 ఏర్పాటు చేశాశమన్నారు. పరిశీలించి ఈ నెల 6 నుండి 8 వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సమర్పించాలన్నారు. ఈ నెల 8 ఉదయం 11:30 గంటలకు మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని హాజరు కావాలని కోరారు. ఈ నెల 9న క్లైమ్స్ అభ్యంతరాలు సూచనలను పరిష్కరిస్థామన్నారు. తుది ఎంపీటీసీ జడ్పిటిసి ఓటరు, పోలింగ్ స్టేషన్ల జాబితా ఈ నెల 10న నోటీసు బోర్డుపై పెడ్తామన్నారు.

## గౌరారంలో మహా అన్నదాన కార్యక్రమం



**చింతపల్లి, సెప్టెంబర్ 6( నినాదం)** మండలంలోని గడియ గౌరారం గ్రామంలోని జై భజరంగ దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ గణేష్ విగ్రహ మండపం వద్ద ప్రముఖ పత్తి వ్యాపారి, మండల బిఆర్ఎస్. పార్టీ నాయకుడు వరికుప్పల వెంకట్రాములు ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామ ప్రజలు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మండల కేంద్రంలోని శ్రీ శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ విగ్రహం మండపం వద్ద స్వామివారి లడ్డు కోసం నిర్వహించిన డ్రాలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు దక్కించుకోగా, బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ విగ్రహం మండపం వద్ద నిర్వహించిన వేలంపాటలో స్వామివారి పెద్ద లడ్డును చెట్టుమళ్ళ ప్రశాంత్ కుమార్ ఒక లక్ష ముప్పది వేల రూపాయలకు, చిన్న లడ్డును అర్థం యాదయ్య 56 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, ఆదిరాళ్ళ కృష్ణయ్య, తంగెళ శ్రీనివాస్ , మజీద్ సర్పంచి ముచ్చర్ల యాదగిరి, గోవింద యాదగిరి, సోమరాజు ప్రదీప్, గోవిందు రవికుమార్, ఎల్లంకి రవి, గోవిందు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## హొటల్లో రూ. 82లక్షలు చోరీ




**మిర్యాలగూడ సెప్టెంబర్ 6 (నినాదం):** మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్డు వైష్ణవి గ్రాండ్ హొటల్ లో సుమారు 82లక్షలు చోరికి గురైనట్టు హొటల్ నిర్వాహకులు ఆర్. రవి ఒన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు శనివారం నిషితంగా పరిశీలించారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒకటి రెండు గంటల మధ్య ఆఫీస్ రూం నుండి చోరి జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. నల్లగొండ నుండి క్లూస్ టీం వచ్చి వేలి ముద్రలు సేకరించారు. చోరి చేసిన ఒక్కడే ఉంటాడని అనుమానిస్తున్నారు. దొంగ ఆఫీస్ రూం తలుపు తాళం ధ్వంసం చేసి లోనికి వెళ్లి టేబుల్ డ్రాలో డబ్బులు తస్కరించాడు. హొటల్ లో అన్ని చోట్ల సీసీ కెమెరాలుండగా ఆఫీస్ రూం వద్ద లేకపోవడం గమనార్హం. ఈ సందర్బంగా డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ త్వరలో చోరి చేసిన వారిని పట్టుకుంటామన్నారు. చోరికి పాల్పడిన తీరును బట్టి పరిశీలిస్తే తెలిసిన వాడే చేసి ఉంటాడని అనుమానిస్తున్నారు. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు సోమనర్స య్య, ఎం. నాగభూషణరావు, పి ఎన్ డి ప్రసాద్ లు పరిశీలించారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిస్ట్



**కోదాడ, సెప్టెంబర్ 6 (నినాదం):** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిగా పనిచేస్తారని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మిలు పేర్కొన్నారు. శనివారం జర్నలిస్టు డే ను పురస్కరించుకొని స్థానిక కేఎస్ అపార్ట్మెంట్లో స్థానిక జర్నలిస్టులకు సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారాలను చూపడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదన్నారు పేద ప్రజల సమస్యలను , వివిధ రంగాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులకు, వ్యవస్థలకు తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర ప్రధానమైనది అన్నారు. జర్నలిస్టులను గౌరవించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షురాలు ఇమ్మడి సంధ్య, భార్గవి, నాగలక్ష్మి, మౌనిక, విజయలక్ష్మి, తాయారు, మాధవి, అనురాధ, వంగవీటి గురునాథం వంగవీటి శరత్చంద్ర ,భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉట్లపల్లి హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం




**మిర్యాలగూడ సెప్టెంబర్ 6 (నినాదం):** మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉట్లపల్లి గ్రామంలో శనివారం మేధా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ మంగ్యా నాయక్ నేతృత్వంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. విద్యార్థులు క్రమశిక్షణ ,వినయం, విధేయతలతో కలిగి ఉండాలని మంగ్యా నాయక్ అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేధా ఫౌండేషన్ నిర్వాహకులు పిన్నం వేణు ,తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, అయోధ్య ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి కవిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె సలీమాభి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 7 సెప్టెంబర్ 2025




## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**రాములోరి ఆదాయం 8,59,961 రూపాయలు**

**ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు**

**పరకామణి సేవలో పాల్గొన్న వాసవి వనిత క్లబ్ సభ్యులు**





**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం) :** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ డివిజన్ అధికారి పి సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామారావు మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఏప్రిల్ నెల నుండి మొదలుకొని నేటి వరకు వచ్చిన ఆదాయం ఎనిమిది లక్షల 59 వేల 691 రూపాయలు వచ్చాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొని తమ సేవలను అందించిన జమ్మికుంట వాసవి వనిత క్లబ్ సభ్యులు అన్నపూర్ణ సేవా సంస్థాన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం వంశీధరాచార్యులు మడికొండ నవీన్ శర్మ తోపాటు ఆలయ ధర్మకర్తలు కాసం నాగరాజు కిషన్ రెడ్డి గోపాల్ రెడ్డి మల్లేష్ ఆలయ సిబ్బంది మోహన్ మల్లారెడ్డి సురేందర్ రావు ప్రవీణ్ రమేష్ రాజేందర్ తోపాటు శ్రీరామ సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీపై మోడీ ప్రభుత్వం సంచలన నిర్ణయం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం) :** భారత ప్రభుత్వం సెప్టెంబర్ 2025లో ప్రకటించనున్న గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ జిఎస్టి రేట్ల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి, వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. శనివారం రోజున కరీంనగర్లో మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించు కునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడుఅంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జిఎస్టి వర్తించేలా మార్పులు చేపట్టి , ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం సుకుందన్నారు. ఈ నిర్ణయం వల్ల భారతీయ ప్రజలందరికి ,వినియోగదారులకు, వ్యాపారాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చనుందన్నారు. ప్రధానంగా గతంలో అత్యధికంగా ఉన్న 28 శాతం శ్లాబును పూర్తిగా తొలగించారని, పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, బీడీలు, లగ్జరీ వస్తువులు , జూదం వంటి కొన్ని వస్తువులకు మాత్రమే 40 శాతం జిఎస్టి వర్తించనుందని తెలిపారు. గృహోపకరణాలు వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం, 18 శాతం నుండి కేవలం 5 శాతం కి తగ్గిందన్నారు. టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్ల వంటి ఉపకరణాలపై గతంలో ఉన్న 28 శాతం జీఎస్టీ ఇప్పుడు 18 శాతం కి తగ్గిందని , దీంతో ఈ వస్తువులు గణనీయంగా చౌకగా లభించనున్నాయన్నారు. హెల్త్ సెక్టార్ లో ప్రజలకు ఊరట నిచ్చే విధంగా మార్పులు జరిగాయని , మెడిసిన్స్ ఇకపై చౌకగా లభించనున్నాయన్నారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ రేట్ల తగ్గింపుల వల్ల కేంద్ర ప్రభుత్వం ఏటా వేల కోట్ల ఆదాయం కోల్పోతున్న ప్రజల మేలు , సంక్షేమం కోసం మాత్రమే మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి జిఎస్టిలో పెనుమార్పులు చేపట్టిందన్నారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువులపై పన్నులు తగ్గించడం వల్ల వినియోగదారుల చేతిలో డబ్బు మిగిలి, డిమాండ్ పెరుగుతుందని , దేశీయ మార్కెట్లు మరింత ఆకర్షణీయంగా మారి, దేశీయ వస్తువులకు డిమాండ్ పెరిగి, ఉత్పత్తిదారులకు, వ్యాపారులకు తగిన మద్దతు లభిస్తుందన్నారు. అలాగేప్రపంచ వ్యాపారాలకు భారత మార్కెట్ ఒక ఆకర్షణ గా నిలవబోతుందన్నారు. ప్రధానంగా మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ సుంకాల ప్రభావాన్ని తట్టుకోవడానికి, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తు, వినియోగదారుల పన్ను భారాన్ని తగ్గించడానికి చర్యలు చేపట్టిందన్నారు. రాబోయే కొన్ని నెలల్లో ఈ సాహసోపేతమైన సంస్కరణలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో ప్రపంచ దేశాలకు అర్థమవుతుందన్నారు. జీఎస్టీ పై సంచలన నిర్ణయం తీసుకొని , ప్రజలకు వినియోదారులకు పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## సెప్టెంబర్ 8న హుస్నాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడికి మాలమహానాడు పిలుపు

**హుస్నాబాద్ నియోజకవర్గ జాతీయ మాలమహానాడు ఇంచార్జ్ అరె కిశోర్**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 6 (నినాదం) :** హుస్నాబాద్ లో నియోజకవర్గ 7 మండలాల బాధ్యులు హుస్నాబాద్ నియోజకవర్గ జాతీయ మాలమహానాడు ఇంచార్జ్ అరె కిశోర్ అధ్యకతన జరిగిన సమావేశంలో నియోజకవర్గం లోని మాల సోదర సోదరీమణులు అందరూ హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి కార్యాలయం ముట్టడించాలని పిలుపునిచ్చినారు.తెలంగాణలో అన్ని 119 ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడించాలని జాతీయ మలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు పిలుపునిచ్చిన నేపథ్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యేమంత్రి క్యాంపు కార్యాలన్నీ ముట్టడించడానికి నియోజకవర్గం లోని మాలలు అందరూ కదిలి రావాలిరోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలి నంబర్ 99 ని తక్షణమే సవరించాలిమాలల ఉనికికి ప్రమాదంగా మారిన జీవో 99 ప్రతులను క్యాంప్ కార్యాలయం ముందు కాల్చివేయండి అసెంబ్లీలో ఎందుకు మాలలకు జరుగుతున్న అన్యాయం పై ఏ మాల మంత్రులు ఎమ్మెల్యేలు ఒదుకుమాట్లాడరు?మాల దాని అనుబంద కులాల విద్యార్థులు విద్యా, ఉద్యోగ సీట్లల్లో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు వర్గీకరణ, 99 పాపం లో అందరి ల భాగస్వామ్యం ఉంది అందుకే ముట్టడి 99 సవరించే వరకు పోరాటం ఆగదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాలల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడు.మాలల పై కుట్రలు చేస్తే పాతాళంలోకి తొక్కుతాం, ఖబర్దార్! జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గౌరవ పిల్లి సుధాకర్ గారు ఇచ్చిన పిలుపుమేరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న మాల సోదరీ సోదరులందరూ ప్రతి మండలం ప్రతి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే మంత్రి క్యాంపు కార్యాలానికి ముట్టడిగా రావాల్సిందిగ జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ పిలుపునిచ్చారు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ అణిచివేస్తున్న తీరు దురదృష్టకరం అని అన్నారు. దళితుల మధ్య వర్గీకరణ చేసి వాళ్లకు తీరని అన్యాయం చేశారు, అంతేకాకుండా జీవో నెంబర్ 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని వాపోయారు, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 పాయింట్ కు తగ్గించాలని ఆ విధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు, ఈ విషయం పట్ల మాల ప్రజాపతినిధులు అసెంబ్లీలో చర్చించాలని కోరారు, మాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ 8వ తారీఖున హుస్నాబాద్ నియోజకవర్గ%శీ%లోని ఎమ్మెల్యే మంత్రి క్యాంప్ కార్యాలయన్నీ ముట్టడిస్తున్నామని ప్రకటించారు. క్యాంపు కార్యాలయ%శీ% ముట్టడికి మాల సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జీవో నెంబర్ 99 ప్రతులను దగ్ధం చేయాలని కోరారు. మాలల అస్తిత్వాన్నీ దెబ్బతీయాలని ఎవరు చూసినా ఎన్ని కుట్రలు చేసినా వారిని పాతాళంలోకి తొక్కి వేస్తామని హెచ్చరించారు. అదేవిదంగా అన్ని మండల అధ్యక్షులు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఈ క్యాంప్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి మండలాల నుంచి పెద్ద ఎత్తున మాల, మాల అనుబంద కుల బాధ్యులను తీసుకువచ్చి విజయవంతం చేస్తామని తెలిపారు.సమావేశంలో హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోడుముంతల వెంకటస్వామి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ జాల శ్రీనివాస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గంగాధర్, చిగురు మామిడి మండల బాధ్యులు బోలుమల్ల రాజమౌళి, హుస్నాబాద్ జై భీమ్ సైనిక్ దళ్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్, కోహెడ మండల నాయకులు పాక శ్రీనివాస్, అక్కన్నపేట మండలం నాయకులు గిరిమల్ల యాదగిరి, గడ్డం రమేష్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు కామాద్రి మురళి, మరియు ఇతర కులభందవులు పాల్గొన్నారు.

## గణనాధునికి ఘనంగా శోభయాత్ర

**గంగమ్మ ఒడిలోకి గణనాధుడు**

**గోదావరిలో ఘనంగా గణేష్ నిమజ్జనం**







**గోదావరిఖని, సెప్టెంబర్ 6 (నినాదం):** వినాయక చవితి పర్వదినాన్ని పరస్కరించుకుని వాడవాడలా కొలువుదీరిన గణపతులను శు క్రవారం సాయం త్రం పట్టణంలోని గోదావరి లో నిమజ్జనం చేశారు. ముందుగా వినాయకు లకు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనా లపై కూర్చొబెట్టి మేళతాళాల మధ్య గణేశుని ని సాయంత్రం 3గంటల నుంచి రాత్రి వరకు వినాయక విగ్రహాల నిమజ్జనం గోదావరిలో నిమజ్జనం చేశారు.

**సందడిగా..**

పూజలు మండలంలో ఏర్పాటు చేసిన గణనాథ విగ్రహాలకు 9రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శు క్రవారం మధ్యాహ్నం వరకు అర్చనలు పూజలు చేశారు. అనంతరం వినాయకుని దగ్గర ఉన్న వస్తువుల ను వేలం పాట పాడారు. సాయంత్రం నుంచి విగ్రహా లను నిమజ్జనానికి తరలిం చారు. గణపతి బప్పా మోరియా నినాదాలు, మంగళ వాయిద్యాలు, నృ త్యాల నడుమ రంగులు చల్లుకుంటూ శోభా యాత్ర సందడిగా సాగింది.

**ఉషోదయ మిత్ర మండలి చరిత్ర...**

5ఇంక్లైన్ ఏరియా గోదావరిఖని లో సుమారు30 సంవత్సరల నుండి ఉషోదయ మిత్ర మండలి పెరు మీద మొదట చిన్న గల్లీ వినాయక మండపం వేసి ఆకుల సురేష్ అనే భక్తుడు 1995 వ సంవత్సరం లో వ్యవస్థాపించాడు. కొన్ని సంవత్సరాల తరువాత ఆకుల సురేష్ అతని పిల్లల చదువు మేర దూరం వెళ్లిపోయారు. అది అలానే వాడాలో ఉన్న వారు అందరూ కలిసి ప్రతి ఏటా గణేష్ నుని పెట్టి పూజలు నిర్వహిస్తున్నారు. ఎక్కడ ఉన్నా ఆకుల సురేష్ ప్రతి ఏటా గణేశుని మండపం వద్దుకు వచ్చి పూజలు నిర్వహిస్తారు.

**ఆకుల సురేష్ మాట్లాడుతూ..**

నేను అందుబాటులో లేకపోయినా ఈ వాడాలో ఉన్నటువంటి భక్తులు నాతోటే అగకూడదనే సంకల్పంతో ప్రతి వినాయక చవితి సంధర్భంగా నేను ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుడిని పెట్టి పూజలు నిర్వహిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. అనంతరం ఆకుల సురేష్ దంపతులకు శాలువలతో సత్కరించి, చిరు జ్ఞాపకని ఉషోదయ మిత్రమండలి కమిటీ సభ్యులు అందజేశారు.

**చిందులు వేస్తున్న యువత..**

వినాయకుడి వాహనం ముందు చిన్నపిల్లలు, వృద్ధులు అని తేడా లేకుండా అందరూ ఆనందంగా డాన్సులు వేస్తూ గణనాధునికి ఘనంగా శోభయాత్ర జరిపించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం) :** జమ్మికుంట మండల పరిధిలోని పదిమంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాగా, శనివారం వారిని సన్మానించారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ వెంకటరెడ్డి హాజరయ్యారు. ఎంఈఓ హేమలత, కాంప్లెక్స్ హెచ్ఎం వేణుగోపాల్, బాదం సురేష్, కే శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. గురువు మార్గదర్శకంలోనే విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. ఎంఈఓ మాట్లాడుతూ టీచర్లు క్రమశిక్షణతో చక్కగా విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, అంజనీ ప్రసాద్, స్వప్న, రవీందర్, ప్రవీణ, సారంగం, రజిత, రమేష్, మాధవి, శ్రీనివాసులను అతిథులు ఘనంగా సత్కరించారు.

## వరద ప్రాంతాల్లో మరమ్మతులను తక్షణమే చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష**



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 06 (నినాదం) :** వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,వరద ప్రభావిత ప్రాంతాలలో దెబ్బ తిన్న రోడ్లు, అంగన్వాడి భవనాలు,గ్రామ పంచాయతీ భవనాలు,త్రాగు నీటి పైప్ లైన్,పి.హెచ్.సి,ప్రభుత్వ పాఠశాలలు, విద్యుత్ తీగలు స్తంభాలు మొదలగు మౌలిక వసతుల మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని,ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాలలో మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని,మన జిల్లాకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సోమవారం నాటికి వరద ప్రభావిత ప్రాంతాల మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.వరద ప్రాంతాల్లో చేపట్టే పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పాస్ చేయాలని కలెక్టర్ కోశాధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో డి.పి.ఓ వీర బుచ్చయ్య,జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డీఈవో మాధవి,జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి వాణి శ్రీ, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నెల చివరి నాటికి 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**ఆయిల్ ఫామ్ లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి**

**ఆయిల్ ఫామ్ పంట సాగు తదితర అంశాల పై సమీక్ష**



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 06 (నినాదం) :** సెప్టెంబర్ చివరి నాటికి 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ఆదేశించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 350 ఎకరాల లక్ష్యం మాత్రమే పూర్తి చేశా అన్నారు.సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో కనీసం 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరిగేలా చూడాలని అన్నారు 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కల తో పాటు,డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు జ్యోతి మహేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఐ. విధానంలో బోధన ద్వారా విద్యార్థులకు చేరువలో మరింత పరిజ్ఞానం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 6 (నినాదం) :** ఎ. ఐ. విధానంలో బోధన ద్వారా విద్యార్థులకు మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, రికార్డులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎ. ఐ. విధానంలో విద్యా బోధన ద్వారా విద్యార్థులకు మరింత విషయ పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ లో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పౌష్టిక ఆహారం ఆవశ్యకతపై ప్రజలకు వివరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. వర్షాకాలం అయినందున వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు సమయానుసారంగా వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం, తెలంగాణ
07 సెప్టెంబర్ 2025
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## నీల్ కమల్ యజమాన్యం సురేష్ చంద్ర శర్మ ఆధ్వర్యంలో అన్నదానం



**మహేశ్వరం, సెప్టెంబర్ 6 (నినాదం):** భక్తులందరూ భక్తిశ్రద్ధలతో గణపతి పాప మోరియా గణపతిని నిమజనానికి ర్యాలీలో వెళ్తున్న భక్తులకు తన సొంతంగా అన్నదాన కార్యక్రమము నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించాలని వినాయక నిమజ్జనం సందర్భంగా తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు 1500 భక్తులు మందికి అన్నదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజా శర్మ, ప్రియాంక శర్మ, పూమిమ శర్మ, జయంతి శర్మ, సోను, డాక్టర్ ఆరతి భ భక్తులు అభిమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు పైడి సాయిని సన్మానించిన గణపతి ఉత్సవ కమిటీ



**దమ్మపేట, సెప్టెంబర్ 6(నినాదం):** మండల కేంద్రంలోని పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాలను 11 రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజు గణనాథుడి ఊరేగింపు సందర్భంగా మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు తనయుడు పైడి సాయి కుమార్ ను నవరాత్రి ఉత్సవాలకు సహకరించినందుకు గాను ఉత్సవ కమిటీ శనివారం ఘనంగా శాలువాతో సన్మానించారు.

## ఘనంగా ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలు



**దమ్మపేట, సెప్టెంబర్ 6(నినాదం):** మండల కేంద్రంలోని మల్కారం రోడ్డు వద్ద తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సంస్థల చైర్మన్ మువ్వా విజయ్ బాబు జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విజయబాబు అతి చిన్న వయసులోనే ఎన్నో పదవులను చేపట్టి, తనదైన శైలితో ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడని అన్నారు. ఆయన ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, చిన్నశెట్టి యుగంధర్, పర్వతనేని ప్రసాద్, సాయిల నరసింహారావు, రొయ్యల కుమార్, పసుమర్తి చిన్నబాబు, చిన్నశెట్టి పెద్ద రమేష్, చిన్నశెట్టి గోపి, కోరుకొండ భాస్కర్ రావు, జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7న జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**గుండాల, సెప్టెంబర్06(నినాదం):** కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేసి,కనీస వేతనం నెలకు26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్-7న హైదరాబాదులో జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండల కేంద్రంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. రెక్కలు తప్ప ఆస్తులు లేని ఈ కార్మికులకు కనీస వేతనాలు కూడ అమలు చేయడం లేదని విమర్శించారు. మురికిలో మునిగి వీధులను శుభ్రం చేస్తున్న సపాయి కార్మికులకు హెల్త్ కార్డులు కూడా ఇవ్వకపోవడం చాలా విచారకరమని అన్నారు.పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 7న హైదరాబాదులో నిర్వహించే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు గడ్డం నాగేష్,తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ%ు% మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చింత నరసయ్య కార్మికులు పాల్గొన్నారు.

# కాప్రాలో బిల్డర్ల ఇష్టారాజ్యం

**యథేచ్ఛగా చట్ట ఉల్లంఘనలు**

**అనుమతులు లేకుండానే సెల్లార్లు, షెడ్లు, అదనపు అంతస్తులు**

**రోడ్లు కబ్జా చేసి యథేచ్ఛగా వ్యాపార భవనాలు**







**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్6,(నినాదం):** అనుమతులు రాలేదు.? షాపింగ్ మాల్ కడుతున్నామని డబుల్ సెల్లార్ కోసం గోతులు తీసి వదిలేశారు. అసలే వర్షాకాలం అది కుంగి కూలింది. ఆక్కడి పరిసరాలు ప్రమాదకరంగా మారాయి. కాప్రా సర్కిల్ మహేష్ నగర్ వద్ద ప్రధాన రహదారి పక్కన సుమారు 2000 గజాల స్థలంలో తొవ్వారు. ట్రాన్స్ ఫార్మర్ పేలి కరెంటు పోల్స్ కూలాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి మెయిన్ లైన్లు పగిలి సరఫరా ఆగిపోయాయి..! చుట్టూరా భయానక పరిస్థితి ఆందోళనలో స్థానికులు ఇది కాప్రా సర్కిల్ పరిధి మహేష్ నగర్ ప్రధాన రహదారి పక్కన ఓ బిల్డర్ నిర్వాకం.. ఇటుంటి బారి నిర్మాణాలకు ముందస్తు అనుమతులు, నిర్దిష్టమై చర్యలు అవసరం ఉంటుంది. కాని ఎక్కడి ప్రాజెక్ట్ యజమాని అవేవి ఇక్కడ పాటించిన దఖలాలు లేవు పక్కన పెట్రో బంక్, వెనకాల రెసిడెన్షియల్ బిల్డింగ్స్ ఉన్నాయి. ఇటువంటి భారీ తొవ్వకాలు చేపట్టేటప్పుడు చుట్టుర భవన యజమానులతో ఎన్ ఓ సి లు తీసుకోవాలనేది కచ్చితమైన నిబంధనలు ఉన్నాయి. అటువంటిది తమను ఎవరు సంప్రదించలేదని అక్కడి వారు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లాన్ కార్యాలయం లో బడా బాబులు బిల్డర్లు చెప్పిందే చట్టం.. వీరు అనుకుంటే ఎలువంటి ఉల్లంఘనలైన చేసి చలామణి కాగలరు. నిబంధనలకు విరుద్ధ సెల్లార్లు, అడ్డగోలు వెలుస్తున్న వ్యాపార భవనాలు ఇది కాప్రా జిహెచ్ఎంసి పరిధిలో ఎక్కడ చూసినా జరుగుతున్న అంతస్తులు అనుమతులకు చేస్తున్న నిర్మాణాలకు ఎక్కడ పొంతన ఉండదు. అనుమతులు మూడు కట్టేది నాలుగు అంతస్తులు టౌన్ ప్లాన్ నిబంధనలు ఎక్కడ పాటించరు. సెట్ బ్యాక్స్, డీవియేషన్స్ పార్కింగ్ నిబంధనలు గాలికే.. ఇది కాప్రా సర్కిల్ పరిధిలో విచ్చల విడిగా వెలుస్తున్న నూతన భవన నిర్మాణాల పటిస్థితి.. కాప్రా టౌన్ ప్లాన్ కార్యాలయంలో బిల్డర్లు చెప్పిందే చట్టం రాజకీయ ప్రజానాయకుల అండ దండలతో అక్రమ నిర్మాణాల వ్యవహారం యథేచ్ఛగా జరుగుతుంది.

## అంగన్వాడీ టీచర్ల పనిభారం తగ్గించాలి



- **సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత**

**చేవెళ్ళ, సెప్టెంబర్ 06(నినాదం):** అంగన్వాడి టీచర్లకు పని భారం తగ్గించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత అన్నారు. శనివారం అంగన్వాడి యూనియన్ సిఐటియు చెవుల నూతన ప్రాజెక్ట్ నూతన కమిటీని, ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి టీచర్లకు రోజురోజుకు పని భారం విపరీతంగా పెరిగిందని పని భారం వల్ల అంగన్వాడీ టీచర్లు అనారోగ్యాల పాలవుతున్నారని అయినా ప్రభుత్వం వారికి పని భారాన్ని తగ్గించడం లేదని అన్నారు ముఖ్యంగా అని అంగన్వాడిచర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఫేస్ క్యాప్చర్ తొలగించాలని, పోషన్ ట్రాకర్ లేదా ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లలో ఏదైనా ఒకటి కొనసాగించాలని ఎందుకంటే రెండు యాప్ లలో ఒకే రకమైన పని విధానం ఉందని అన్నారు అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేసే ఆహార సామాగ్రి నాణ్యమైనవి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అంగన్వాడీ యూనియన్ చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలుగా తుప్పరి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల స్వప్న, కోశాధికారిగా మున్నూరు ఉమారాణి ఉపాధ్యక్షురాలుగా రాధా ప్రవీణ పద్మరాణి ప్రేమలత సహాయ కార్యదర్శులుగా కవిత సరస్వతి భూదేవి 20 మందిని ప్రాజెక్టు కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అంగన్వాడి టీచర్ల సమస్యలపై సిఐటియు ఎర్రజెండా అనేక పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో అనేక పోరాటాలు నిర్వహిస్తామని అంగన్వాడీ టీచర్లకు పని భారం తగ్గే విధంగా ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి టీచర్ల శ్రమను గుర్తించకుండా గత 20,30 సంవత్సరాల నుంచి ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ల శ్రమను గుర్తించాలని డిమాండ్ చేశారు ఐసిడిఎస్ ను బలోపేతం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ చేవెళ్ల ప్రాజెక్టు,సెక్టార్స్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## జవ్వాజి లక్ష్మీనారాయణ ఆశయాలను కొనసాగిద్దాం

- **మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు**



**గుండాల, సెప్టెంబర్06(నినాదం):** ఆదివాసి ఉద్యమ రథసారథి కీర్తిశేషులు జవ్వాజి లక్ష్మీనారాయణ ఏడవ వర్ధంతి సభను గుండాల మండల కేంద్రంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ యొక్క సభ తుడుం దెబ్బ ఉపాధ్యక్షులు వజ్రా ఎర్రయ్య అధ్యక్షత వహించగా ముక్తులుగా తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య మరియు రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ కీర్తిశేషులు జివాజి లక్ష్మీనారాయణ పీడిత ప్రజల పక్షపాతి నిరంతర ఉద్యమనేత పేద ప్రజల హక్కుల కోసం బందుకు పట్టి పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్డ్ ఆరవ షెడ్యూల్డ్ లోని ఆదివాసి హక్కుల కొరకు తుడుం దెబ్బ స్థాపించిన వ్యక్తులలో లక్ష్మీనారాయణ ఒకరు. ఆదివాసి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి. ఆదివాసి ప్రజల రక్షణ చట్టాలైన భూపతిలాయింపు నిషేధిత చట్టం వన్ బై 70 యాక్ట్ అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2026 మొదలగు చట్టాల అమలు కొరకు నిరంతరం ఉద్యమం చేసినారని గుర్తు చేశారు. ఆదివాసి విద్యార్థి ఉద్యమానికి పునాది వేసి విద్యార్థులను ఉద్యమంలో భాగస్వామ్యం కలిగించిన ఘనత ఉందన్నారు. పాయం సత్యనారాయణ ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ జవ్వాజీ లక్ష్మీనారాయణ నిరంతర ఉద్యమ కార్యచరణ కలిగినటువంటి వ్యక్తి ఆదివాసీలు భారీ ప్రాజెక్టుల ద్వారా నిర్వాసితులు కాకుండా భారీ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా పోరాటం చేసినారు అట్లాగే పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక పోరాటం గ్రీన్ హంట్ వ్యతిరేక పోరాటం పోడు భూముల అక్కుపత్రాల పోరాటం మొదలగు పోరాటాలను చేసినారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల శ్రావణ్ కుమార్, కొడెం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, గుంపిటి వెంకటేశ్వర్లు, పుణెం శ్రీను, సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవునూరి మధు, మాజీ ఎంపీపీ గుండాల ముత్తి సత్యం,దుగ్గారపు వీరభద్రం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు , జిల్లా కార్యదర్శి, మోకాళ్ళ కన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు, సుర్ణబాక కిషనరావు, మహాబాద్ జిల్లా కార్యదర్శి, చీమల శివ కుమార్,నాయకులు పోంబైన ముత్తయ్య కోరం సీతారాములు మాస్ లైన్ పూనెం మంగయ్య, తెల్లం రాజు,భాగమైన రమేష్ మోకాళ్ళ వీరస్వామి తోలం గోపి కొమరం లక్ష్మీకాంత,వాసం రామకృష్ణ, పెండకట్ల యాకయ్య, గుండాల మండల అధ్యక్షులు, గోవింద నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ మహేందర్, మరియు కుటుంబ సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులోనే కాదు.. ఆటల్లోనూ ముందుండాలి

- **విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ**



**కోదాడ, సెప్టెంబరు 6(నినాదం):** విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లోనూ ముందుండాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి రామారావు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు.మూడు రోజుల క్రితం రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీలో కోమరబండ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలవడం సంతోషకారన్నారు.భౌషత్ లో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవిందు, పి ఈ టి కొండల్, శేషు గిరి చందూలాల్ సత్యనారాయణ రెడ్డి ఖలీల్ అహ్మద్ గిరి జ్యోతి మేడం పిడతల శ్రీను ఏడుకొండలు పిడిమత్స్యశాఖ డైరెక్టర్ నాగుల్, అబ్దుల్ రెహమాన్, రాయపూడి రమేష్, వరద చారి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేత



**మహేశ్వరం సెప్టెంబర్ 6 (నినాదం):** భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించాలని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సామ సుందర్ రెడ్డి గణేష్ మహారాజ్ కీ జై నిమజ్జనం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినాయక నిమజ్జనం ను పురస్కరించుకుని యాకూత్‌పురా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి సంతోష్ నగర్ పరిధిలోని ఐ.ఎస్. చంపాపేట్ డివిజన్ కేడి ఆర్ బార్ వద్ద భక్తులకు అన్నదానం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సంఘ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్వప్న సుందర్ రెడ్డి మాట్లాడుతూ -తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ గణేష్ మహారాజ్ కీ జై అంటూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులందరూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. "ప్రతి ఒక్కరు నిమజ్జనానికి ఎంచుకోవడం సమాజ బాధ్యత" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఈ పర్యావరణ స్నేహపూర్వక కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కురుమ గూడ ఐఎస్ అదన్ డివిజన్ సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ భక్తులు పెద్దలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు

**ఖానాపురంలో విఘ్నేశ్వరుడికి ఘనంగా వీడ్కోలు**

**డప్పుల చప్పుళ్లు, నృత్యాలతో హోరెత్తించిన యువత**





**కోదాడ, సెప్టెంబర్ 6 (నినాదం):** ఖానాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడి శనివారం నిర్వహించిన నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగింది.శోభాయాత్రలో గణనాథుని విగ్రహాన్ని అలంకరించి ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "గణపతి బప్పా మోరియా" నినాదాలతో గ్రామం మార్మోగిపోయింది... శోభాయాత్రలో డప్పుల చప్పుళ్లు, కోలాటాల నడుమ చిన్నారులు, యువకులు నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. జయ జయ ధ్వానాల మధ్య 'పుర' వీధులు వినాయక నిమజ్జన శోభాయాత్రతో పులకించిపోయాయి. గణేశాయ.. పానీలాయా.., గణపతి బొప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా, భోలో గణేశ్ మహరాజ్కో జై.. అంటూ భక్తిపారవశ్యంతో భక్తులు గణనాథునికి 'ఘన'మైన వీడ్కోలు పలికారు. ఏకదంతుడిని సాగనంపేందుకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామంలో పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.